RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER








ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 361 పేజీలు : 4 వెల: రూ : 2 మంగళవారం , 21- మే 2024


# రైతులకు "గుడ్" న్యూస్..






## కాళేశ్వరం బ్యారేజీకి మరమ్మతులు.. రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయాలు

వాస్తవ తెలంగాణ న్యూస్ :కేంద్ర ఎన్నికల సంఘం అనుమతితో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన దాదాపు నాలుగు గంటలపాటు మంత్రివర్గ సమావేశం సాగింది. ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ సాగు ప్రణాళిక, కాళేశ్వరం బ్యారేజీ మరమ్మతులు, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే బడులు తదితర అంశాలపై కేబినెట్ చర్చించింది. అకాల వర్షాలు ఎప్పుడు లేనివిధంగా పడుతున్నాయని.. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనాలని నిర్ణయించారు. రైతులకు నష్టం జరగకుండా.. %మీర్రా%కి ఒక్కరూపాయి కూడా తగ్గకుండా.. చివరిగంజ వరకు ధాన్యం కొనుగోలు చేసే బాధ్యత కలెక్టర్లకు అప్పగించారు. సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటాకు 500 బోనస్ ఇవ్వాలని మంత్రివర్గంలో నిర్ణయించారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలని ఆధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇచ్చిన మధ్యంతర నివేదికపైనా మంత్రివర్గంలో చర్చించారు. తాత్కాలికంగా మరమ్మతులు చేసైనా సరే రైతులకు నీరు ఇవ్వాలని మంత్రివర్గంలో నిర్ణయించినట్టు మంత్రి పొంగులేటి తెలిపారు.ప్రైవేటు స్కూళ్లకు దీటుగా గవర్నమెంట్ బడులు తీర్చిదిద్దాలని మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నారు. గత దశాబ్ధకాలంలో విద్యా వ్యవస్థను బీఆర్ఎస్ విస్మరించిందని.. తమ మార్క్ ఏంటో చూపిస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. విద్యావ్యవస్థకు పెట్టపీట వేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. బడుల్లో మౌళిక సదుపాయల విషయాల్లోనూ తగ్గేదేలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.అవతరణ దినోత్సవ వేడుకలకు సోనియా గాంధీకి ఆహ్వానం.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా.. అవతరణ వేడుకలు గ్రాండ్ జరపాలని మంత్రివర్గంలో తీర్మానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ వేడుకలకు..తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ఆహ్వానించాలని నిర్ణయించారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణకు ఈసీ అనుమతి కోరుతూ లేఖ రాయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.కాళేశ్వరం బ్యారేజీకి మరమ్మత్తులు కాళేశ్వరం బ్యారేజీపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డ్యామేజ్ జరిగిన బ్యారేజీలను మరమ్మత్తులు చేయించాలని కేబినెట్ తీర్మానించింది. మరమ్మత్తులకు ముందు టెక్నికల్ టెస్టులను చేయించనుంది. బ్యారేజ్ సేఫ్టీ ఎక్స్పర్ట్ కంపెనీలతో మంత్రులు, అధికారుల బృందం పరిశీలన చేయనుంది. వచ్చే వర్షాకాలం లో నీళ్లను లిఫ్ట్ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు

# మూడు రోజుల పాటు ఫుల్లుగా వర్షాలు.



ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి వాతావరణ శాఖ రెయిన్ అలర్ట్ జారీ చేసింది.. ఉపరితల ద్రోణి ప్రభావంతో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటన విడుదల చేసింది. మంగళవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తెలిపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, అలాగే రాయలసీమలో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షం పడే అవకాశం ఉన్నట్లు విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. మరోవైపు రేపు శ్రీకాకుళం 8, విజయనగరం 6, మన్యం 12, అల్లూరి జిల్లా 2 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉ ందన్నారు. బుధవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, ఏలూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తెలిపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉరుములతో కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్ల క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉ ండరాదని సూచించారు. సోమవారం సాయంత్రం 6 గంటల నాటికి శ్రీసత్యసాయి జిల్లా ఓబుల దేవర చెరువు మండలంలో 42.5మిమీ, చిత్తూరు జిల్లా వెదురుకుప్పంలో 38.2మిమీ, కోనసీమ మండపేట, విజయనగరం కొత్తవలసలో 30.5మిమీ, అల్లూరి జిల్లా అడ్డతీగలలో 27.2మిమీ, అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 26మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు. దాదాపు 30 ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడినట్లు తెలిపారు.

# అరవింద్ కేజ్రీవాల్ కస్టడీని పొడిగించండి..

## కోర్టుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్



మద్యం పాలసీకి సంబంధించిన కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని 14 రోజుల పాటు పొడిగించాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (%జుణ%) సోమవారం కోర్టును ఆశ్రయించింది. ప్రస్తుతం అరవింద్ కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యారు. జూన్ 2న ఆయనను లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు గతంలో కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని సోమవారం (మే20) వరకు పొడిగించింది. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను ఈడీ ఆయన అధికారిక నివాసంలో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ కేసులో ఈడీ మద్యం పాలసీకి సంబంధించిన చార్జిషీట్ దాఖలు చేసింది. ఇందులో అరవింద్ కేజ్రీవాలతో పాటు ఆయనకు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీని నిందితులుగా పేర్కొంది. సిట్టింగ్ సీఎం, రాజకీయ పార్టీ మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా 200 పేజీల అనుబంధ చార్జిషీట్‌ను త్వరలోనే విచారణకు స్వీకరించే అవకాశం ఉంది. నిందితులపై మనీలాండరింగ్ నిరోధక చట్టం నిబంధనల ప్రకారం.. అభియోగాలు మోపాలని కోరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను ప్రధాన సూత్రధారి అని ఈడీ తెలిపింది. సీఎంతో పాటు ఆప్ నేతలు, ఇతరులతో కుమ్మక్కయ్యారని ఆరోపించింది. ప్రస్తుతం రద్దు చేసిన ఎక్సైజ్ పాలసీ రూపకల్పనలో కేజ్రీవాల్ కీలక పాత్ర పోషించారని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు సుప్రీంకోర్టుకు తెలిపారు. కేజ్రీవాల్ ఒక సెవెన్ స్టార్ హోటల్‌లో బస చేశారనేందుకు తమ వద్ద ప్రత్యక్ష సాక్ష్యం ఉందని చెప్పారు. మద్యం పాలసీలో వచ్చిన డబ్బులను గోవా ఎన్నికలకు మళ్లించినట్లుగా ఈడీ ఆరోపిస్తున్నది. అయితే, ఈ ఆరోపణలు కేజ్రీవాల్ కొట్టిపడేశారు.

# హెలికాప్టర్ ప్రమాదం..

## ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం





టెహ్రాన్: ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో మృతిచెందారు. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కూలిన ప్రాంతంలో ఎవరూ బతికున్న ఆనవాళ్లు లేవని ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించింది. హెలికాప్టర్ కూలిన ప్రాంతం మొత్తం కాలిపోయిందని తెలిపింది. అందులో అధ్యక్షుడు రైసీతోపాటు విదేశాంగ మంత్రి అబ్దొల్లాహియాన్, అజర్ బైజాన్ గవర్నర్, ఇతర ఉన్నతాధికారులు ప్రయాణిస్తున్నారు.అధ్యక్షుడు ఇబ్రహిం రైసీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఆదివారం సాయంత్రం అజర్‌బైజన్ సరిహద్దుల్లోని జోల్ఫాలో కుప్పకూలిన విషయం తెలిసిందే. అజర్‌బైజాన్ సరిహద్దులో ఇరు దేశాలు సంయుక్తంగా నిర్మించిన డ్యామ్ ప్రారంభోత్సవానికి వెళ్లిన అధ్యక్షుడు, తిరుగు ప్రయాణంలో తబ్రిజ్ నగరానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నది. భారీ పొగమంచు మధ్య పర్వతప్రాంతాలను దాటుతుండగా హెలికాప్టర్ కుప్పకూలిందని ఇరాన్ అధికారులు తెలిపారు. అయితే ఎత్తయిన కొండలు, ప్రతికూల వాతావరణం నేపథ్యంలో సహాయక చర్యలకు ఆటకం ఏర్పడింది. దీంతో సోమవారం ఉ దయం రెస్క్యూ బృందాలు ప్రమాద స్థలానికి చేరుకున్నారు. అంతకుముందు మానవ రహిత విమానాల ద్వారా హెలికాప్టర్ కూలిన ప్రదేశాలను గుర్తించారు.

# రాయ్‌బరేలిలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన రాహుల్ గాంధీ

వాస్తవ తెలంగాణ న్యూస్ : కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ (కేరళ), రాయ్‌బరేలి (యూపీ) నుంచి పోటీ చేస్తున్న రాహుల్ గాంధీ సోమవారం రాయ్‌బరేలిలో పర్యటించారు. రాయ్‌బరేలిలోని ఓ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.రాహుల్ రాకతో పోలింగ్ కేంద్రం వద్ద కోలాహలం నెలకొంది. ప్రజలు పెద్దసంఖ్యలో గుమికూడి రాహుల్‌తో సెల్ఫీలు తీసుకునేందుకు ప్రయత్నించారు. కాంగ్రెస్ కంచుకోటగా పేరొందిన రాయ్‌బరేలిలో రాహుల్ గాంధీ విజయం కోసం ఆ పార్టీ శ్రేణులు చెమటోడ్చారు.



## సన్న వడ్లకే రూ.500 బోనస్.. ప్రకటించిన మంత్రి పొంగులేటి



వచ్చే సీజన్ నుంచి సన్న వండ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో సోమవారం రాష్ట్ర మంత్రి మండలి సమావేశమైంది. అనంతరం సమావేశం నిర్ణయాలను మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాకు వివరించారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఈ సీజన్‌లో 36 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే కొనుగోలు చేశామన్నారు.

# ఉప్పల్ సరస్వతి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చర్ల సుధాకర్ రెడ్డి





**-మూడవసారి అధ్యక్షులు ఎన్నికై హ్యాట్రిక్ సాధించిన చర్ల సుధాకర్ రెడ్డి**

**ఉప్పల్, మే 20 ( వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ సరస్వతి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చర్ల సుధాకర్ రెడ్డి ఎన్నికయ్యారు.



సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యుల పదవీకాలం ముగియడంతో ఎన్నికలను నిర్వహించాలని నిర్ణయించారు. అధ్యక్షుడు పదవి కోసం ఇద్దరు పోటీ పడ్డారు. దీంతో బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించడం అనివార్యమైంది. ఎన్నికల అధికారిగా కే. సురేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవి కోసం ప్రస్తుత అధ్యక్షుడు చర్ల సుధాకర్ రెడ్డి, రవీందర్ ముజకరి పోటీపడ్డారు. మొత్తం 44 మంది ఓటర్లలో చర్ల సుధాకర్ రెడ్డి కి 34 ఓట్లు పోలు కాగా రవీందర్ ముజకర్ కి 10 ఓట్లు పోలయ్యాయి. 20 ఓట్ల మెజారిటీతో చర్ల సుధాకర్ రెడ్డి అధ్యక్షుడిగా ఘనవిజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా టి. రజనీష్ రెడ్డి, కోశాధికారిగా కే. విద్యాసాగర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కే. లక్ష్మీరెడ్డి, కే. వాసుదేవ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా జి. ప్రీతం రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సి. ఆనంద్, చలపతిరావు, ఎం. మహేశ్వర్ రెడ్డి, బివి సంజీవరావు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి కే సురేష్ రెడ్డి ప్రకటించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికై చర్ల సుధాకర్ రెడ్డి హ్యాట్రిక్ సాధించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన చర్ల సుధాకర్ రెడ్డిని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా చర్ల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ ప్రజల సమస్యలను సంబంధిత అధికారులతో పాటు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# మల్లాపూర్ లో బీరప్ప కామరతి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మల్లాపూర్, మే 20 ( వాస్తవ తెలంగాణ ): మల్లాపూర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బీరప్ప కామరతి కళ్యణోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సమాజంలో కురుమలు నీతి నిజాయితీపరులని మాట తప్పనివారుగా కురుమలు ఉన్నారని పదేళ్ల కెసిఆర్ ప్రభుత్వంలో కురుమలకు కెసిఆర్ ఉన్నత స్థానం కల్పించాడన్నారు. బీరప్ప దేవాలయాలు ఫంక్షన్ హాల్స్ కుల సంఘ భవనాలు ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి బి ఆర్ ఎస్ కురుమలకు చేసిందని తిన్నరేవు తలిసే వారిగా కురుమలు ఉంటారన్న నమ్మకం సమాజంలో ఉ ందన్నారు. బీరప్ప కామరతి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నందుకు కురుమ కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద ఎత్తున బంధువులతో నిర్వహించే పండుగలో ప్రేమాభిమానాలతో పాటు విలువలు భవిష్యత్ తరాలకు అందించడం లో బీరప్ప పండుగలు దోహదపడతాయన్నారు. హైదరాబాదు కోకా పేటలో 5 ఏకరాల్లో అత్యాధునిక కురుమల ఆత్మీయ భవనం దొడ్డి



కొమురయ్య భవనం కెసిఆర్ కట్టించాడని కురుమలు నిత్యం కెసిఆర్ తో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ హమాలీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉప్పల్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం



**-ఉప్పల్ భగవత్ ఏఈ బి. కిరణ్ కుమార్**

ఉప్పల్, మే 20 ( వాస్తవ తెలంగాణ ): శాఖపరమైన మరవత్తుల కారణంగా ఈ నెల 21వ తేదీ మంగళవారం ఉప్పల్లోనే పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నట్లు విద్యుత్ శాఖ ఉప్పల్ భాగాయత్ బి. కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి విజయపురి కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి10.30 గంటల వరకు విజయపురి కాలనీ, సాయిరాం కాలనీ, సాయిబాబా కాలనీ, హెచ్ఎండి లేఅవుట్ అరేంజ్ రియాల్టీ, బోప్పన చెరువు గుడి లైన్, సృజనా స్కూల్ తదితర ప్రాంతాల్లో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే 11 కె.వి ఉప్పల్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రాఘవేంద్ర కాలనీ, లక్ష్మారెడ్డి నగర్ కాలనీ, సూర్య నగర్, హనుమసాయి నగర్, సబ్ రిజిస్టర్ లైన్ తదితర ప్రాంతాల్లో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన వెల్లడించారు. 11 కెవి హెచ్ఎండిఏ ఫీడర్ పరిధిలో సాయంత్రం 3 గంటల నుండి 4.30 గంటల వరకు ఉప్పల్ బగాయత్ ఏరియా, కాలభైరవ టెంపుల్ లైన్, హెచ్ఎండి ప్రాంతంలో ఆ సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ కిరణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# సంగారెడ్డి లోని రేపు లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఈనెల 21వ తేదీన జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవాలయ నిర్వాహకులు నాయికోటి రమేష్ కుమార్ సోమవారం తెలిపారు. ఉదయం 9 గంటలకు 108 కళాశాలల మామిడి పండ్లతో ప్రత్యేక అభిషేకాలు 11 గంటలకు లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణోత్సవం జరుగుతుందని చెప్పారు సాయంత్రం 6 గంటలకు దాండియా అయ్యప్ప భజన మండలి ఆధ్వర్యంలో బజన కార్యక్రమం జరుగుతుందని వివరించారు. పురోహితులనుండి ఊరేగింపులు జరుగుచున్న వేళ సంగారెడ్డి ప్రతాప్ ప్రజలు అందరూ హాజరు అవుతారని తెలిపారు.

# బెటర్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు.



ఉప్పల్, మే 20 (వాస్తవ తెలంగాణ): బెటర్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగోల్ ఇషా కన్వెన్షన్ హాల్లో మాతృ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాల్గొన్న దివ్యంగా మాతృమూర్తులకు ట్రస్ట్ తరఫున చీరలు,నిత్యవసర సరుకులు అందజేసి సన్మానించారు. అతిథులుగా డాక్టర్ అభినవ్, సంధ్యారాణి, దివాకర్ విచ్చేసి దివ్యాంగ తల్లులతో మాట్లాడి, ట్రస్ట్ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దీపక్, ఉపేందర్, సురేష్, రమేష్ ,శశి కుమార్ లకు ట్రస్ట్ సభ్యులు బండి బాలరాజ్, శ్రీవల్లి సువర్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశా- రు.

# కార్మిక ల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సంఘం.





మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్: నిరంతరం కార్మికుల సమస్యల పరిస్కారానికి కృషి చేస్తు వారి సంక్షేమానికి పాటపడుతున్న యూనియన్ బి ఆర్ ఎస్ అనుబంధ బి ఆర్ టి యూ అని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ మరియూ బి అర్ టి యూ జిల్లా అధ్యక్షులు శంబు ప్రభాకర్ గారు అన్నారు..నేడు మేడ్చల్ బి ఆర్ ఎస్ కార్యాలయంలో శీల పోమ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముక్య అతిథులుగా హాజరైన వేతనాల బోర్డు మాజీ చైర్మన్ నారాయణ మాట్లాడుతు బి ఆర్ ఎస్ ఆదినేత మాజి ముఖ్య మంత్రి కే సీ ఆర్ నాయకత్వములో గత ప్రభుత్వములో అనేక కార్మిక సంక్షేమ కార్యక్రమలు చేసారన్నారు. పరిశ్రమలకు నిరంతరము విద్యుత్ ను అందించి ఉ పాధిని కాపాడారు అన్నారు నూతన పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించారు. జీవితాలు పెంచడమే కాక వారి అన్నీ రకాల ప్రార్ధనలు కాపాడారు . మేడ్చల్ పారిశ్రామిక ప్రాంతంలోని శిలా ఫామ్ స్లీప్ వెల్ మంచి వేతన ఒప్పందాం చేయటం జరిగింది. మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో సమస్యలు పరిష్కరించడం జరిగింది అన్నారు. భవిషత్తులోను కేసీఆర్ మరియు కేటీఆర్ సూచనలతో కంపెనీ లో ఇటీవల కార్మికుల మంచి వేతన ఒప్పందాం చేయటం జరిగింది. మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో సమస్యలు పరిష్కరించడం జరిగింది అన్నారు. భవిషత్తులోను కేసీఆర్ మరియు కేటీఆర్ సూచనలతో కార్మికులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో శీల ఫోం ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ ఎస్ డి సిరాజుద్దిన్, బాడీ మెంబెర్స్ శ్రీనాథ్,నవీన్,నరేష్,భీము నాయుడు, స్మరణ,జై జ్యోత లేంక మరియు ప్రభాకర్, యెర్రయ్య, లక్ష్మి తాడితర్లు పాలుగొన్నారు

# అనారోగ్య బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



**బాధిత కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కు అందజేత**

కొల్చారం,వాస్తవ తెలంగాణ న్యూస్:పలు కారణాలతో ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురైన పలువురు బిఆర్ఎస్ నాయకులను నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పరామర్శించారు. మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు పిఎసిఎస్ చైర్మన్ నాగూరి మనోహర్, నాయకుడు చౌవరి గారి నర్సింలు లు ఇటీవల అనారోగ్య బారిన పడగా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఉపసర్పంచ్ ఎండుగుల కృష్ణ తండ్రి సత్యనారాయణ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కాగా సోమవారం కొల్చారంలో పర్యటించిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించింది. ఇదే గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ ఎండి మహమ్మద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిల్ పై నుండి పడి మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మృతుని భార్య బిబి బేగం కు రెండు లక్షల రూపాయల బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ భీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు మాజీ ఉపసర్పంచ్ లు చెన్నయ్య, చౌరి గారి రాములు, ఎందుగుల కృష్ణ, పాంద్ర వెంకటేశం, వడ్ల ప్రభాకర్, నేరళ్ల చంటయ్య, చౌరి గారి భాస్కర్, శేకులు తదితరులు ఉన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



కొల్చారం,వాస్తవ తెలంగాణ న్యూస్: మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, పిఎసిఎస్ డైరెక్టర్ పోతగల పోచమ్మ బాలయ్య దంపతుల కూతురు సరిత వివాహం సోమవారం గ్రామంలోని బాబా ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ వేడుకలకు హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు మాజీ ఉపసర్పంచ్ లు చెన్నయ్య, చౌరి గారి రాములు, ఎండుగుల కృష్ణ, పాంద్ర వెంకటేశం, వడ్ల ప్రభాకర్, నేరళ్ల చంటయ్య, చౌరి గారి భాస్కర్, శేకులు తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి ఎమ్మెల్యే జిఎంఆర్





పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ దిశా నిర్దేశం చేశారు. లోక్సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయం కోసం అహర్నిశలు పనిచేసిన పార్టీ శ్రేణులను అభినందించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు బిజెపి నిరసన.




రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. నిరసనకు బిజెపి పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ఇలాంటి ప్రభుత్వాలు ఎన్నికల ముందు హామీ ఇవ్వరాదని ఆయన తెలిపారు. రైతుల వడ్లను కనీసం తొందరగా కొనేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిజెపి కార్యకర్తలు డిమాండ్ చేశారు.

# పెద్దపల్లి పార్లమెంటు బిజెపి అభ్యర్థిగా పోటీ చేసినటువంటి గోమాస శ్రీనివాస్,బిజెపి లీగల్ సెల్ న్యాయవాద బృందాన్ని బల్మూరి అమరేందర్రావు గృహంలో, మేధావి వర్గం అందరితో కలిసి చర్చ గోష్టి సమావేశం.



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)సోమవారం రోజు పెద్దపల్లి పార్లమెంటు బిజెపి అభ్యర్థిగా పోటీ చేసినటువంటి గోమాస శ్రీనివాస్ బిజెపి లీగల్ సెల్ న్యాయవాద బృందాన్ని బల్మూరి అమరేందర్రావు గృహంలో బిజెపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాద మిత్రులందరిని కలిసి తన గెలుపు కోసం న్యాయవాదులు నల్లకోటు ధరించి లక్ష్మీ నగర్ లో డాక్టర్లని , వ్యాపారస్తులని అందరిని కలిసి బిజెపి అభ్యర్థిని గెలిపించాల్సింది గా పేరుపేరునా ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది. మరుసటి రోజు ఆధ్యా బ%శీ%కెట్ హాల్ లో మేధావుల సమావేశం పార్లమెంటరీ స్థాయి న్యాయవాదులు ,డాక్టర్లు ,ఇంజనీర్లు, లెక్చరర్స్ ,మేధా వి వర్గం అందరితో కలిసి చర్చ గోష్టి సమావేశం నిర్వహించినందున ఈరోజు బిజెపి లీగల్ సెల్ బృందాన్ని కలవడం కొరకు వచ్చి గోమాస శ్రీనివాస్, వారి సంతోషాన్ని వ్యక్తపరి, న్యాయవాద బృందంతో వారి ఆనందాన్ని పంచుకున్నారు గెలుస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా అభ్యర్థి గోమాస శ్రీనివాస్ తో పాటు పార్లమెంటరీ ఎలక్షన్ ఇంచార్జ్ మోహన్, సీనియర్ న్యాయవాది బల్మూరి అమరేంద్ర రావు , రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు బల్మూరి వనిత, బీజేపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు సిరిగ సంజయ్ కుమార్, న్యాయవాద పరిశత్ జిల్లా అధ్యక్షులు శ%శీ%తన్ కుమార్, హిందు వాహిని జిల్లా అధ్యక్షులు రాగం శ్రీధర్, బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ గుండెబోయిన లక్ష్మణ్ యాదవ్, ఎస్సీ మోర్చా స్టేట్ ఉపాధ్యక్షుడు కాసిపేట శివాజీ, బిజెపి మహిళా మోర్చా పార్లమెంటరీ స్థాయి ఇంచార్జ్ సోమారపు లావణ్య అరుణ్ కుమార్, న్యాయవాదులు, గుడి కందుల భూమయ్య, పెట్ట%శీ% వెంకటేశం, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, న్యాయాధి పరిషత్ నాయకుడు కుడిది వెంకటేష్, అనిల్, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్తలకు బెస్ట్ సర్వీస్ అవార్డులు




రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ : మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో పంచమ వార్షికోత్సవ సందర్భంగా మహనీయుల పురస్కారాలను పురస్కరించుకొని తేదీ 23:05: 2024 గురువారం చిరంజీవి బ్లడ్ బ్యాంక్ హైదరాబాద్ నందు పద్మ విభీషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ డాక్టర్ కొణిదెల చిరంజీవి చేతుల మీదుగా బెస్ట్ సర్వీస్ అవార్డు ను రామన్నపేట మండలం నుండి ముగ్గురం అందుకోబోతున్నట్లు సామాజిక కార్యకర్తలు వేముల సైదులు , నోముల యాదగిరి , సోమనబోయిన శ్రీమన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అసమానతలపై వివిధ అంశాలపై ప్రజలను చైతన్య పరుస్తూ , రక్తదానం చేయుటలో మరియు అత్యంత వెనుకబడిన పేద మానసిక వికలాంగులకు సహాయం, ఆపద సమయంలో నిత్యవసర సరుకుల పంపిణీ అందించుటలో మరియు బర్త్డే , మ్యారేజ్ డేల సందర్భంగా చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయుటలో ,మహనీయుల ఆశయ సాధన కోసం ఇలా పలు రకాల సేవా కార్యక్రమాలను గుర్తించిన ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ అవార్డు ను నీర్నేముల , కక్కిరేణి గ్రామాలకు అంకితం చేస్తున్నామని ఇలాగే నిరంతరం ఇదే స్ఫూర్తి తో సామాజిక సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని వారు

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాతకు





## లక్ష మల్లెల పుష్పార్చన

(వాస్తవ తెలంగాణ): పెడన ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీ వాసవి మాత జయంతి పురస్కరించుకొని పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము నందు శ్రీ వాసవి జయంతి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మూడవ రోజు సోమవారం శ్రీ వాసవి మాతకు లక్ష మల్లెల పుష్పార్చన పూజా కార్యక్రమాన్ని 80 మంది మహిళలుతో శ్రీ వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారు శ్రీ లలితా పారాయణం చదివారు. శ్రీ వాసవి మాత ఉత్సవ విగ్రహాన్ని మేళ తాళాలతో పురవీధులలో ఊరేగించారు. ఊరేగింపులో పాల్గొన్న ఆర్యవైశ్యులు, పలువురు భక్తులు జై వాసవి జై జై వాసవి అని అంటూ నామస్మరణంతో ఈ ప్రాంతం మారుమ్రోగింది పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకున్న భక్తులకు ఈరోజు ఉభయ దాతలైన శ్రీమతి కొల్లిపర కృష్ణకుమారి తీర్థప్రసాదములను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా మాట్లాడుతూ మంగళవారం జరగనున్న ఆర్యవైశ్య అన్న సమారాధన కార్యక్రమానికి పెడన పట్టణ, మండలంలోని ఆర్యవైశ్య సోదర సోదరీమణులు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ఉత్సవముల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా కార్యదర్శి జవాజి నాగు పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొమ్మూరి శారద, కొల్లూరి మంజులత అధ్యక్షులు తమ్మన లక్ష్మీ తయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ కోశాధికారి పొన్నూరు అపర్ణ కార్యవర్గ సభ్యులు కొల్లూరి పద్మ, మామిడి రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చౌరస్తా లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించండి -కందుల సంధ్యారాణి



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)రద్దీగా ఉండే మున్సిపల్ చౌరస్తా లో ప్రజలు రోడ్డు దాటడానికి సౌకర్యం లేకపోవడం వల్ల ప్రజల జీవితాలకు తీవ్ర ప్రమాదాన్ని కలిగిస్తుంది, ప్రత్యేకంగా రద్దీ సమయాల్లో కళాశాల విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో రోడ్డు దాటుతున్నారు. ఒక వైపు జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ లు మరోవైపు సరస్వతి శిశు మందిర్, డిగ్రీ పీజీ కాలేజీ మరియు మెడికల్ కాలేజీ లు ఉన్నాయి. ఈ చర్య ప్రమాదాలను తగ్గించడమే కాకుండా ట్రాఫిక్ అంతరాయలను కూడా నిరోధిస్తుంది. కాబట్టి విద్యార్థుల భద్రత మరియు ప్రజల శ్రేయస్సును కోసం ఇక్కడ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి వచ్చే బడ్జెట్ లో ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య మరియు లక్ష్మీనగర్ మండల అధ్యక్షులు కోడూరి రమేష్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్,గోపగోని నవీన్ గౌడ్,కొమ్ము గట్టయ్య,బానాల స్వామి,మామిడాల శ్రీనివాస్ మరియు బిజేపి నాయకులు పిడుగు క్రిష్ణ,కొమల మహేష్,కొండపర్తి సంజీవ్, సుల్వ పద్మ ,అపర్ణ,మచ్చ విశ్వాస్,పైతరి రాజు,తిరుపతి సత్యం,రాజుకుమార్ చారి,దాసరి శ్రీనివాస్,కుర్రె రాజేందర్,శివరాం,ప్రుధ్విరాజ్,మహేందర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవయే లక్ష్యంగా వాసవి వనితా క్లబ్



సూర్యాపేట టౌన్, మే 20( వాస్తవ తెలంగాణ న్యూస్) : సమాజ సేవయే లక్ష్యంగా వాసవి వనితా క్లబ్ సేవలు అందిస్తుందని వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు పసుపర్తి జ్యోతి తెలిపారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం రోడ్ ఫ్లై ఓవర్ వద్ద బాటసారులకు అన్నదానం,మజ్జిగ పంపిణి చేశారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ కందిబండ రమేష్,పద్మజ ల కోడలు విధిష,చిలుకల శ్రీనీవాసు,స్వాతి ల కుమార్తె తన్విత పుట్టిన రోజు సందర్భంగా వారి సహకారం తో సుమారు 500 మంది పేదలకు అన్నప్రసాదం,బాటసారులకు మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు.చిన్నారులు తమ పుట్టిన రోజులు ఏ లాంటి హంగామా లతో జరుపుకోకుండా సమాజ సేవలో పాలు పంచుకోవడం అభినందనియమని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ వంతుగా తమ శక్తానుసారం సమాజ సేవలో బాగ స్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి జెడ్.సి. పసు పర్తి కృష్ణమూర్తి, నూనె యుగంధర్,చిలుకల శ్రీనివాసు, తేలుకుంట్ల వెంకన్న,వాసవి కుసుమాంబ గ్రేటర్ క్లబ్ కోశాధికారి తెలుకుంట్ల వాసవి,ఉపాధ్యక్షురాలు తోట హైమావతి వనితా క్లబ్ కార్యదర్శి వెంపటీ విజయ, కోశాధికారి నల్లపాటి రమాదేవి,సభ్యులు అన0తుల నాగేశ్వరి,స్వాతి,తోట అనురాధ తది తరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి సిజిఆర్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన బదనాపురం గత నెల జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందిన నేపథ్యంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎరుకల సంఘం సభ్యులు గోవర్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

